**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

విశ్వవ్యాప్తముగను విజ్ఞానులందరూ
(నాటుపాట)ను విని మేటియనిరి
కోట్ల జనుల హృదిని కొల్లగొట్టిన పాట
(స్వర్ణగోల)గెలిచె స్వరమునందు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్ఛార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్ఛార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్ఛార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 216 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 16-11-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరణ
- ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ అభినందించిన రాహుల్

హైదరాబాద్ నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

# కాంగ్రెస్‌ను ఎవరు కాపాడలేరు

**బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి**

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

నర్మదా,- నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) : వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు.

-మిగతా 2 లో







## 'బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

- లేకుంటే పరువు నష్టం దావా వేస్తా'
- బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం

న్యూఢిల్లీ,
ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్‌ఫోర్స్ వన్ లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1-5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు.

-మిగతా 2 లో

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

- మొత్తం 9మంది మృత్యువాత
- పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం



శ్రీనగర్,
జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు

-మిగతా 2 లో

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

- బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



2 లో




## పాక్‌లో ముదిరిన న్యాయ సంక్షోభం

- రాజ్యాంగ కోర్టు ఏర్పాటుతో గందరగోళం
- నిరసనగా ఇప్పటికే ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రాజీనామా
- అదే బాటలోనే లాహోర్ హైకోర్టు సీనియర్ జడ్జి కూడా

లాహోర్ : నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ పాకిస్తాన్‌లో సుప్రీంకోర్టుకు కంటే ఉన్నతస్థానంలో ప్రత్యేకంగా ఫెడరల్ కానిస్ట్యూషనల్ కోర్టు (సమాఖ్య రాజ్యాంగ న్యాయస్థానం- ఎఫ్‌సిసి) ఏర్పాటు చేస్తూ తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ అక్కడి న్యాయవ్యవస్థ సంక్షోభానికి దారితీస్తోంది. ఎఫ్‌సిసి ఏర్పాటు కోసం చేపట్టిన రాజ్యాంగ సవరణ పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇదివరకే ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రాజీనామా చేశారు. ఇప్పుడు అదే బాటలో శనివారం నాడు లాహోర్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి షామ్స్

-మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ఇటీవల జూబ్లీహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు.

-మిగతా 2 లో

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్'

- ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగింపు
- కాంగ్రెస్ సంచలన ఆరోపణలు



పాట్నా,
బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ ఘన విజయం సాధించిన వేళ కేరళ కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 128 నియోజకవర్గాల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించింది. ఎన్‌డీఏ గెలిచిన 202 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 128 స్థానాల్లో విజయం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టిన సమయంలో తొలగించిన ఓట్లు తర్వాత వచ్చిందని విమర్శించింది. ఓట్ల తొలగింపు డేటాను విశ్లేషించి, ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్‌తో పోల్చిన అనంతరం కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేసింది.ఎస్ఐఆర్ నిర్వహించి కేంద్ర ఎన్నికల సంఘం నిజమైన ఓటర్లను ఏకపక్షంగా తొలగించిందని కాంగ్రెస్ ఆరోపించింది. "బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. ఎన్ డీఏ గెలిచిన 202 స్థానాల్లో 128 సీట్లు ఎస్ఐఆర్-ఆధారిత ఓట్ల తొలగింపుల ద్వారా గెలిచింది. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తొలగింపు డేటాను మేము విశ్లేషించాం. ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్ తో పోల్చాం. అప్పుడు తేడా స్పష్టంగా తెలిసింది. నిజమైన, జీవించి ఉన్న ఓటర్లను ఎస్ఐఆర్ కింద ఏకపక్షంగా తొలగించారు."

-మిగతా 2 లో

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్ బుక్ ఖాతా హ్యాక్



హైదరాబాద్,- నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ తెలంగాణ హైకోర్టు వెబ్ సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్ లోడ్ చేస్తుండగా ఆన్ లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్ సైట్ హ్యాకింగ్ పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్ కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

-మిగతా 2 లో

## ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు

**2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు**

- ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది
- సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది
- సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్
- ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు

పాట్నా, నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేయగా, ఉత్తర్ ప్రదేశ్ లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్‌నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు.

-మిగతా 2 లో



## రెండు రోజుల్లో.. రూ.13 లక్షల కోట్లు

- వచ్చే ఏడాది నవంబర్‌లో మళ్లీ నిర్వహిస్తాం
- మరిన్ని ప్రతిపాదనలతో రావాలని పిలుపు




విశాఖ నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ రెండు రోజుల్లో రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖపట్నంలోని ఎయు ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో శనివారం సాయంత్రం జరిగిన సిఐఐ ముగింపు సదస్సులో ప్రతినిధులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు చరిత్రలో నిలిచిపోతుం దని చెప్పారు. 'ఇక్కడ జరిగినవి

-మిగతా 2 లో

# కాంగ్రెస్‌ను ఎవరూ కాపాడలేరు.

(మొదటి తరువాయి)

ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు. గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళు లర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోదీ వక్ఫ్ చట్టాన్ని ప్రస్తావించారు. ఇళ్లను అక్రమంగా ఆక్రమించి వక్ఫ్ ఆస్తులుగా మార్చారని.. తమిళనాడులో మొత్తం గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగా మార్చారని ఆరోపించారు. అందుకే పార్లమెంటులో వక్ఫ్ చట్టాన్ని ప్రవేశపెట్టామన్నారు. బీహార్ ఎన్నికల సమయంలో ఈ హామీదారులు, వారి మిత్రులు (ప్రతిపక్షాలు) వక్ఫ్ చట్టాన్ని బహిరంగంగా చించివేశారని.. వారు అధికారంలోకి వస్తే వక్ఫ్ చట్టాన్ని అమలు చేయడానికి అనుమతి ఇవ్వమని చెప్పారని.. బీహార్ ప్రజలు కూడా ఈ మత రాజకీయాలను ఓడించారని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎవరూ రక్షించలేరన్న ప్రధాని.. ఈ దేశం ముస్లిం లీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్‌ను తిరస్కరించిందన్నారు. కాంగ్రెస్ చర్యలతో దేశం అసంతృప్తిగా ఉందని.. ఇకపై కాంగ్రెస్‌ను ఎవరూ కాపాడలేరన్నారు.

# 'బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

(మొదటి తరువాయి)

నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్? చేసిన క్లిప్?ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు. ట్రంప్? 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్? లైక్ హెల్?' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్? ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా



పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది. చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్?ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్? జనరల్? టిమ్ డేవి, న్యూస్ చీఫ్? డెబోరా టర్నెస్? రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్?హౌస్?కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్?నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1-5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

**బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి**
**బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటం**
**మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

హైదరాబాద్,

విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత



తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు.

# రెండు రోజుల్లో.. రూ.13 లక్షల కోట్లు

(మొదటి తరువాయి)

ఒప్పందాలు మాత్రమే కాదు.. సాంకేతిక ఆలోచనల మార్పిడి. దావోస్ తరహాలో ఈ సెషన్లు నిర్వహించాం.' అని చెప్పారు. 'విశాఖతో రాష్ట్రంలో ఏ నగరానికీ పోలిక లేదు' అని అన్నారు. వచ్చే ఏడాది నవంబర్‌లో మరలా సిఐఐ సదస్సు ఇక్కడే నిర్వహిస్తామని చెప్పారు. ఆ సదస్సుకు మరిన్ని పెట్టుబడులతో రావాలని కోరారు రాష్ట్రంలో మరింతగా కార్మిక సంస్కరణలు చేపడ తామని, భూములు, మౌలిక వసతుల రంగంలోనూ సంస్కరణలు తెస్తామని అన్నారు. పెట్టుబడులతోనే పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కలుగుతాయని చెప్పారు. దేశంలో ఎక్కడాలేని రీతిలో ఎస్క్రో ఖాతాను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వం దీనికి గ్యారంటీ ఇస్తోందన్నారు. రెండు రోజుల పాటు జరిగి ఈ భాగస్వామ్య సదస్సుకు మూడు వేల మంది ప్రతినిధులు హాజరు కాగా, దీంట్లో 650 మంది విదేశీయులు ఉన్నారని చంద్రబాబు చెప్పారు. 700 మంది బి టు బి మీటింగుల్లో పాల్గొన్నారన్నారు. వివిధ దేశాల నుంచి 30 మంది మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు విచ్చేశారని, రెండు రోజుల పాటు 67 సెషన్లు జరిగాయన్నారు.

# ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు

(మొదటి తరువాయి)

ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్ నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఎ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.

# పాక్‌లో ముదిరిన న్యాయ సంక్షోభం

(మొదటి తరువాయి)

మెహమూద్ మీర్జా వైదొలిగారు. దీంతో ఆయన వివాదాస్పదమైన సవరణ చట్టంగా మారిన తర్వాత రాజీనామా చేసిన తొలి హైకోర్టు న్యాయమూర్తి అయ్యారు. జస్టిస్ మీర్జా 2028లో పదవీ విరమణ చేయాల్సి వుంది. ఈ పరిణామాలతో అక్కడి న్యాయ నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశ రాజ్యాంగానికి నూతనంగా తీసుకువచ్చిన సవరణ ద్వారా రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై దాడి చేయడాన్ని వారందరూ తీవ్రంగా నిరసించారు. సవరించిన చట్టం ప్రకారం, రాజ్యాంగానికి సంబంధించిన అంశాలను విచారించడానికి ఫెడరల్ రాజ్యాంగ కోర్టు (ఎఫ్‌సిసి)ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న సుప్రీం కోర్టు కేవలం సాంప్రదాయ సివిల్, క్రిమినల్ కేసులను మాత్రమే విచారిస్తుంది. కొత్తగా ఏర్పాటు చేసిన పాకిస్తాన్ ఫెడరల్ రాజ్యాంగ కోర్టుకు తొలి చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ అమినుద్దిన్ ఖాన్ నియమితులయ్యారు.

# ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

(మొదటి తరువాయి)

ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

(మొదటి తరువాయి)

హైకోర్టు వెబ్ సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్ లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్?లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి తరువాయి)

జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకోవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్'

(మొదటి తరువాయి)

అని కేరళ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈసీ విడుదల చేసిన డేటా సెట్ లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా కనిపించలేదని హస్తం పార్టీ తెలిపింది. ఎస్ఐఆర్ పేరుతో ఎన్‌డీఏ పేద, బడుగు, బలహీన వర్గాల ఓటర్లను తొలగించిందని ఆరోపించింది. ఎస్ఐఆర్ చేపట్టి బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులను గుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాల్సి ఉందని పేర్కొంది. కానీ ఎన్నికల సంఘం విడుదల చేసిన మొత్తం డేటా సెట్ లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా లేరని స్పష్టం చేసింది. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి అని ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఉదహరించింది. బీజేపీ గేమ్ ప్లాన్?ను ప్రజలు గ్రహించాల్సిన అవసరం ఉందని, లేదంటే భారతీయ జనతా పార్టీ ప్రతి పౌరుడిని ఓటరు జాబితా నుంచి తొలగిస్తుందని ఎద్దేవా చేసింది. "నిజానికి జరిగింది ఎస్ఐఆర్ పేరుతో ఎన్?డీఏ పాలనలో బాధపడుతున్న పేద, దుర్బల ఓటర్లను తొలగించడానికి జరిగిన ఒక పెద్ద ప్రక్షాళన. పేదలను ఓటర్ జాబితా నుంచి తొలగించి, ఓట్లు వేయకుండా అడ్డుకున్నారు. ఆ తర్వాత దశలవారీగా ఎన్నికలు నిర్వహించారు. అసలైన ఓటర్ల స్థానంలో డమ్మీ బ్రెజిలియన్లను ఓటర్ జాబితాలో చేర్చుతారు. వారి తరఫున ఓటు వేస్తారు. అలాగే ఎప్పటికీ ఎన్నికలలో బీజేపీ గెలుస్తూనే ఉంటుంది" అని కేరళ కాంగ్రెస్ విమర్శించింది. మరోవైపు ఈవీఎంలు, ఈసీపై మహాగఠ్ బంధన్ ఆరోపణలు గుప్పించడంపై ఎల్జేపీ(రామ్ విలాస్) పార్టీ అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ మండిపడ్డారు.

# దళారులను నమ్మి మోసపోకండి

**ముద్విన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్ పర్సన్ యాట గీతానర్సింహ**

**కడ్తాల్, నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శనివారం కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలోని సింగల్ విండో కౌంటర్ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ డి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర రూ. 2369 పైసలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు










తరలించడం జరుగుతుందని రైతులు తేమశాతం వచ్చే విధంగా చూసుకోవాలని తేమశాతం ఉంటేనే గిట్టుబాటు ధరలభ్యమవుతుందని తెలిపారు. వరి ధాన్యం తీసుకువచ్చే రైతుల కోసం అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఎవరు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వారికి గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ కూడా ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, చేగూరి వెంకటేష్, బేరి వెంకటయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అర్కోటం బాల్ రాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు లచ్చి రామ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బిక్య నాయక్, శ్రీనివాస్, గోపాల్, మహేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, రాజు, పొట్టి శ్రీను, మహేష్, ముత్యాలు, గోపాల్, జంగిలయ్య, జంగయ్య యాదవ్, జివిజి యువజన సంఘం అధ్యక్షుడు సతీష్, ప్రశాంత్, పవన్, నరసింహ, గోపాల్, సింగల్ విండో సీఈవో దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ అమ్మవారి సన్నిధిలో సీఎం సోదరుడు కృష్ణారెడ్డి



**కడ్తాల్, నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి శనివారం కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. సందర్భంగా స్వాగతం పలుకుతూ మైసిగండి మైసమ్మ కి ప్రత్యేకమైన పూజలు చేశారు. రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.

## కుక్కల బెడదపై కమిషనర్‌కు వినతి




**ఆమనగల్లు, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ నవచైతన్య కాలనీ 5వ వార్డులో వీధి కుక్కల బెడద పెరగడంతో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వస్పుల మహేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇటీవల కాలనీలో కుక్కల దాడిలో పలువురు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పనుల నిమిత్తం వెళ్తున్న ఐదుగురిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన ఘటనను వివరించారు. పట్టణంలో కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వస్పుల కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

### ఆమనగల్లు మండల ప్రజా పరిషత్‌లో సూపరింటెండెంట్‌గా ఆర్. సుమలత బాధ్యతలు స్వీకరణ



**ఆమనగల్లు, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ పదవిలో శ్రీమతి ఆర్. సుమలత విధుల్లో చేరారు. గతంలో ఆమె కొత్తూరు మండలంలోని డీవై. ఈఈ. పీఆర్ డిప్యూటీ సబ్ డివిజన్‌లో సేవలందించారు. అనంతరం పదోన్నతితో ఆమనగల్లు మండల ప్రజా పరిషత్‌లో పర్యవేక్షకురాలిగా బాధ్యతలు స్వీకరించారు.

## హుస్నాబాద్ బస్ స్టేషన్ ముంపు ప్రాంతాల పరిశీలన



**హుస్నాబాద్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన హుస్నాబాద్ బస్ స్టేషన్ ప్రాంతాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్ స్టేషన్‌లో నీరు నిల్వ కాకుండా శాశ్వత పరిష్కారం కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. బస్ స్టాండ్ వెనుక డ్రైనేజీకి వరద నీరు వెళ్లేలా లింక్ కాలువ ఏర్పాటు చేయాలని, భవిష్యత్‌లో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరువాత ఆయన హుస్నాబాద్ మార్కెట్ కమిటీని సందర్శించి, ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం లోడ్ అయిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఇతర నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప ఆలయంలో శిల్పకళా సౌందర్యం



**షాద్ నగర్, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప ఆలయ పరిధిలో శిల్పకళా సౌందర్యం కళాభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. పచ్చని చెట్ల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో వేణువాయిస్తున్న శ్రీకృష్ణుడు, ఆయన పక్కనే వేణుగానంలో లీనమైన రాధమ్మ రూపకల్పన చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ చక్కని చిత్రాన్ని ఓ శిల్పకారుడు ఆలయ పరిధిలో ఆవిష్కరించగా, దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయానికి మరింత కళాత్మక శోభను చేకూరుస్తోంది. రాధాకృష్ణుల శిల్పరూపాలు, ప్రకృతి సౌందర్యంతో కలిసిపోతూ దర్శనార్థులను అలరిస్తున్నాయి. రంగులు తొడిగితే ఈ శిల్పకళ మరింత జనరంజకంగా, ఆకర్షణీయంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## శ్రీ కాకతీయ హై స్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**షాద్ నగర్, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పట్టణంలోని శ్రీ కాకతీయ హై స్కూల్‌లో ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ఒక్కరోజు ఉన్నతాధికారులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో జెస్సికా, లోహిత్ మొదటి బహుమతిని అందుకున్నారు. లాస్య, అన్షద్ రెడ్డి రెండవ బహుమతిని పొందగా, సాక్షి, నిత్య, తనీష్ నాయక్ మూడవ బహుమతిని గెలుచుకున్నారు. ప్రత్యేక బహుమతి రిషి కి లభించింది. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా పాలనకు ప్రజల ఆమోదం

బుర్ర వీర స్వామి గౌడ్



**ఎలిగేడు, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీర స్వామి గౌడ్ తెలిపారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆమోదం తెలిపారని. శనివారం ఎలిగేడు లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తూ ఆదరాభిమానాలను చూరగొంటోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఎంత ప్రయత్నించినా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ ఎలిగేడు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కవ్వంపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సినీ హీరో సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళి



**ఎలిగేడు, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలుగు సినిమా పరిశ్రమలో ప్రముఖ నటుడు, దర్శకుడు, నిర్మాతగా, అలాగే ఏలూరు మాజీ ఎంపీగా సేవలందించిన ఘట్టమనేని శివరామకృష్ణ (సూపర్ స్టార్ కృష్ణ) 3వ వర్ధంతి సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలో అభిమానులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం పండ్ల పంపిణీ చేశారు. కృష్ణ అభిమానులు తాటి పెల్లి సతీష్ బాబు మాట్లాడుతూ, తెలుగు చలనచిత్ర రంగంలో అభివృద్ధికి అనేక కొత్త పుంతలు తొక్కించిన హీరో కృష్ణ గారు మొట్టమొదటి కౌబాయ్ పిక్చర్, ఈస్ట్‌మాన్ కలర్, 70 ఎంఎం సినిమాలు నిర్మించి దర్శకత్వం వహించి చిత్ర పరిశ్రమకు వన్నె తెచ్చారని తెలిపారు. పద్మాలయ స్టూడియోను నెలకొల్పి ఎంతో మందికి జీవనోపాధి చూపిన పద్మశ్రీ కృష్ణ మన మధ్య లేరని చింతిస్తూ, ఆయన ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు మామిడాల రమేష్, అభిమానులు కవ్వంపల్లి నారాయణ, కాశిపాక రాయమల్లు, దళిత సంఘం నాయకులు బాసంపల్లి రాజేశం, చెదల లచ్చయ్య, మామిడాల మల్లేశం, నారాయణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ రాజీవ్ నగర్‌లో ఘనంగా బాలల దినోత్సవం



**బోడుప్పల్, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బోడుప్పల్ రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పిల్లలతో కేక్ కట్టింగ్ నిర్వహించి, పాటలు పాడించడం, నృత్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను మరింత ఆనందభరితంగా మార్చారు. అధ్యక్షులు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాలలో చాలావరకు నవంబర్ 20న చిల్డ్రన్స్ డే జరుపుకుంటారని, కానీ మన దేశంలో నవంబర్ 14న జరుపుకోవడానికి కారణం భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం అని తెలిపారు. ఆయనకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకే ఈ రోజును బాలల దినోత్సవంగా జరుపుతున్నారని వివరించారు. బాల్యం తిరిగిరాని గొప్ప అనుభూతి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుక్కోజీ అమరేందర్, గౌరవ అధ్యక్షులు ఏ. బిక్షపతి, జి. సంతోష్, డి. సతీష్ కుమార్, బాలు, అజీజ్, విశ్వనాథ్‌తో పాటు నివాసిత మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేతలు



**అమ్రాబాద్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలు, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేసినందుకు కుట్రపూరితంగా అక్రమ కేసులు నమోదు చేసినట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ కేసుల విచారణలో భాగంగా హైదరాబాద్ నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖాదర్, మిరాజ్, కాశన్న యాదవ్, నిరంజన్, శ్రీనివాసాచారి, మోపితయ్య, కుందాం మల్లికార్జున్, పోలే రవి, కాసిం, అంతటి మల్లేష్ తదితరులు కోర్టుకు హాజరయ్యారు. కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నేతలకు సంఘీభావం తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలి- పి. నరసింహ



**అమ్రాబాద్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమ్రాబాద్ మండలంలోని చింతలంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలపై సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పి. నరసింహ మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో కనీసం 200 రోజులు పనులు కల్పించాలని, నిబంధనలు లేకుండా రోజుకు 800 రూపాయల కూలి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల కోసం వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు, దిక్కులేని మహిళలకు నెలకు 2500 రూపాయలు చెల్లించాలని అన్నారు. కూలీలు ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, పని ప్రదేశాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాసయ్య, కార్యదర్శిగా సిహెచ్ పద్మ, ఉపాధ్యక్షులుగా భాస్కర్, రాములు, ఏ. చిట్టెమ్మ, సహాయ కార్యదర్శులుగా మౌనిక, సిహెచ్ ప్రసాద్, కోశాధికారిగా సి. పార్వతమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. మల్లేష్ పాల్గొన్నారు.

# పీఆర్సీ వెంటనే ప్రకటించి అమలు చేయాలి

## చకినాల అనిల్ కుమార్



**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ, గత పిఆర్సి గడువు ముగిసి రెండేళ్లు గడిచినా కొత్త కమిషన్ రిపోర్టును బహిర్గతం చేయకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. వెంటనే పీఆర్సీ ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బిల్లులు, డీఏలు పెండింగ్‌లో ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులను తరగతి గది బోధనకు దూరం చేసే రకరకాల శిక్షణలు, ఆన్‌లైన్ కార్యక్రమాలను విద్యాశాఖ రద్దు చేయాలని, పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం డిప్యూటేషన్ పద్ధతిలో టీచర్లను నియమించరాదని సూచించారు. కేజీబీవీ టీచర్ల సమ్మె కాలపు వేతనాలను వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూలు గురుకుల టీచర్లకు 010 పద్ధతి ద్వారా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనరీ ప్రయోజనాలను విడుదల చేసి, హెల్త్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, టీపీటీఎఫ్ నిర్వహించబోయే ఉద్యమాలలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సమస్యల పరిష్కారానికి కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ కార్యదర్శి చకినాల రామచంద్రం, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు కదిరె శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సతీష్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కన్నం గంగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, ఉపాధ్యాయులు కదిరె రమేష్, సురేందర్, బలరాం, శ్రీకాంత్, భారతం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీపీ



**ఎలిగేడు, నవంబర్15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు 36 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ. 99.69 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సమిండ్ల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును శనివారం ఎలిగేడు మండలం శివపల్లిలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఎలిగేడు, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్ మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాట్ల పరిశీలించిన మంత్రి పొన్నం



**ఎల్కతుర్తి,నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈ నెల 17న ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరగనున్న మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ క్యాంప్ ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీ సహకారంతో అన్ని విభాగాల వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించనున్నారు. వైద్య సేవలు అందుబాటులో ఉండే ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో ఈ మెగా మెడికల్ క్యాంప్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

# కరీంనగర్‌లో అన్నప్రసాద వితరణ




**కరీంనగర్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రాపోలు వెంకట శరత్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో కరీంనగర్ సివిల్ హాస్పిటల్ ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా 200 మందికి భోజనం అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ నసువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం ద్వారా కలిగే ఆనందం అపారమని, అందుకే క్లబ్ సభ్యుల పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి వేడుకలను సమాజహిత కార్యక్రమాలుగా మలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు లయన్ చిలుపూరి రాములు, లయన్ బండారి గంగాధర్, డైరెక్టర్లు లయన్ వూట్ల దేవయ్య, లేడీ లయన్ నసువాల హరిప్రియ, వేసిరెడ్డి ప్రశాంత్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఫిల్టర్ ఇసుక కేంద్రాల కూల్చివేత



**ఆమనగల్లు, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్లు మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక ఫిల్టర్ బెడ్లపై రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్త దాడులు నిర్వహించి వాటిని కూల్చివేశారు. వ్యవసాయ పొలాల నుంచి మట్టిని తరలించి కృత్రిమ ఇసుకను తయారు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు ఆమనగల్లు ఎస్సై బి. వెంకటేష్ తెలిపారు. ఇసుక ఫిల్టర్ల ద్వారా కృత్రిమ ఇసుక తయారుచేస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ ఇసుక తయారీలో పాల్పడిన పర్వతాలు, శ్రీశైలం లను అరెస్టు చేసి బైండోవర్ చేయనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఫిల్టర్ ఇసుక తయారీ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# కొత్త తరగతి గదులు, వంటశాల పనులకు శంకుస్థాపన



**తుర్క యాంజాల్, నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన అదనపు తరగతి గదులు మరియు వంటశాల పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. గ్రామంలో విద్యా సదుపాయాల విస్తరణకు, విద్యార్థుల సౌకర్యాల పెంపుకు ఈ నిర్మాణాలు తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు.

# మైసిగండి అమ్మవారిని దర్శించుకున్న మార్కెట్ చైర్ పర్సన్ గీత



**కడ్తాల్, నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారిని శనివారం ఆమన్ గల్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ,అమన్ గల్ మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీచ్యా నాయక్ , కడ్తాల్ మాజీ ఎంపిటిసి చేగూరు వెంకటేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



**ఎలిగేడు, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండలం సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ ముందు రహదారి కూడలిలో శనివారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. ఇసుక ట్రాక్టర్ ఢీకొని పెద్దేల్లి సుదీర్ (50) అక్కడికక్కడే మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా చొప్పదండి వాసి సుదీర్, గర్రెపల్లి బాలికల గురుకుల కళాశాలలో కాంట్రాక్టు ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు లాగే ఉదయం ఇంటి నుండి మోటార్‌సైకిల్‌పై బయలుదేరి వస్తుండగా, సుల్తాన్‌పూర్ వద్ద ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఎదురుగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ (నంబర్ TS 22T 5920) అతి వేగంగా ఢీకొట్టింది. ట్రాక్టర్ వెనుక టైర్లు ఛాతిపై వెళ్లడంతో సుదీర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ట్రాక్టర్ డ్రైవర్ అంతడుపుల శశి కుమార్ అజాగ్రత్తగా నడిపిన కారణంగా ప్రమాదం జరిగిందని ఎస్ఐ మధుకర్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. మృతుని భార్య పెద్దేల్లి ఉమా ఫిర్యాదు మేరకు డ్రైవర్ శశి కుమార్, యజమాని ఆవుల సంపత్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రజల సేవకుడు డాక్టర్ బాలకిష్టయ్యను స్మరించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,నవంబర్ 15:(నీలగిరి ఎక్స ప్రెస్):** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య శతజయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహానికి పుష్పాంజలి అర్పించారు. కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వనపర్తి జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నివాళులు సమర్పించారు. అవసరాల సమయంలో పేదలతో నిలబడి సేవచేసిన ప్రజా వైద్యుడిగా డాక్టర్ బాలకిష్టయ్య గుర్తిండిపోతారని నిరంజన్ రెడ్డి అన్నారు. సోషలిస్టు అభ్యుదయ భావాలను అనుసరించి ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితమై పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలకే జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ వ్యక్తిత్వం ఆయనదని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, విద్యా రంగ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా వనపర్తి పరిణామంలో ఆయన పాత్ర విశేషమని



గుర్తించారు. సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన కాలంలో వనపర్తికి మంచి నీటి సదుపాయాలు, మౌలిక వసతులు, ఉద్యోగావకాశాలు విస్తృతంగా కల్పించడం ద్వారా పట్టణ అభివృద్ధికి పునాది వేశారని తెలిపారు. అందుకే ఆయనను వనపర్తి పితామహుడిగా పలుకుతారన్నారు. ఎన్నికైన ఎమ్మెల్యేగా మండలానికి జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా విద్యా విస్తరణకు బాటలు వేసారని పేర్కొన్నారు. తరువాత నిరంజన్ రెడ్డి నివాసంలో శతజయంతి ఉత్సవ కమిటీ సమావేశమైంది. డాక్టర్ బాలకిష్టయ్య సాహిత్య–కళా పోషణ, రాజకీయ జీవితం, ప్రజాసేవ, అభివృద్ధి చర్యలను నేటి తరానికి చేరవేయడానికి సంవత్సరం రోజుల పాటు శతజయంతి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో డాక్టర్ భూపేష్, మాజీ ఐఏఎస్ దినకర్, మాజీ చైర్మన్ ప్రమిలమ్మ, మాజీ సర్పంచ్ జయంతి, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, ప్రతినిధి వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, బాల్ రామ్, వేణు రెడ్డి, స్వరాజ్యం, వీరయ్య, కృష్ణయ్య, అమర్నాథ్, ఇతరులు పాల్గొన్నారు.

# రాజీమార్గంతో కేసుల పరిష్కారం




**ఎలిగేడు, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుల్తానాబాద్ లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ పేర్కొన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో శనివారం ఆయన స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలకు సమన్యాయం జరుగుతుందని, ఇరు పక్షాల అంగీకారంతో కేసులు సులభంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. స్పెషల్ లోక్ అదాలత్‌లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులు సహా మొత్తం 54 కేసులు పరిష్కరించబడ్డాయని కోర్టు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏపీపీ శ్యాం ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాసరావు, వొడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, మదూరి పృథ్వీ, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు బీసీల వాదం గెలుపు



**దేవరకొండ నవంబర్ 15. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గాగెలుపొందిన అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందడం బీసీలవాదం గెలిచినట్లుగా అని జాతీయ బీసీ సంక్షేమ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి బీసీ వాదాన్ని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీలు అందరూ కలిసి సబ్బండ వర్గాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు నవీన్ యాదవ్ ను గెలిపించి రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ వాదాన్ని బలపరిచినట్లని అన్నారు. ఇదే నినాదంతో ముందుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా బీసీల అందరు చైతన్యమై రిజర్వేషన్ సాధించే దిశగా ముందుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష రెడ్డి ,యాదయ్య, అప్పం వీరయ్య, భీమగోని శివగౌడ్, పున్న బిక్షమయ్య, కానుగుల మధు ,సుధాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పజ్జూర్ జంక్షన్ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

## - సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున



**నల్లగొండ,నవంబర్ 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈ రోజు సిపిఎం నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ శ్రీమతి వెంకటమ్మ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:చందనపల్లి పజ్జూర్ జంక్షన్ ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామస్థులు ప్రతిదినం ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నారని, ఈ ప్రాంతంలో రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేస్తే పర్జూరు, ఎర్రగడ్డలగూడెం, వెంకటాద్రిపాలెం, ఇండ్లూరు, రామారామం గ్రామాల ప్రజలకు పెద్ద సౌకర్యం కలుగుతుందని, నల్లగొండ నుండి సూర్యాపేట, సూర్యాపేట నుండి నల్లగొండకు వెళ్లే ప్రతి RTC బస్ చందనపల్లి వద్ద ఆగేలా ఏర్పాటు చేయాలని కోరారు. అదే విషయంపై ఎంఎల్సీ, నెల్లికంటి సత్యం కూడా డిఎం గారికి అధికారిక లేఖ రాసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, పూలే సత్యనారాయణ, బొల్లు రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారూ.

# సీసీ రోడ్డు నాణ్యత పరిశీలించిన చైర్మన్



**అచ్చంపేట, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట పట్టణంలోని 15వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీ రోడ్లను నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టరుకు సూచించారు. ప్రజలకు సౌకర్యం కలిగేలా పనులు వేగవంతంగా, ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాబా ఏఈ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

## - సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ, అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపన



**ఇల్లంతకుంట, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల రాజన్న జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అతిథులుగా హాజరయ్యారు. ఇళ్ల యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు. తరువాత గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు ఇందిరమ్మ, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను ఎమ్మెల్యే అందజేశారు. ఇళ్లు మంజూరైన వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. అదే మండలానికి చెందిన 18 లబ్ధిదారులకు రూ. 4 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందారు. ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో నూతన అంగన్వాడీ భవనానికి, ముస్కానీపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్ర మిగులు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, మాతంగి అనిల్, ఆకుల సత్యం, వెలిచాల జ్యోతి, తీగల పుష్పలతతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ లింగాకారానికి దీపాలు వెలిగించి భక్తి చాటుకున్న హ్యాపీ హొమ్స్ కాలనీ వాసులు





**నల్లగొండ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కార్తీక మాసం సందర్భంగా మిర్యాలగూడ రోడ్ లోని హ్యాపీ హొమ్స్ లో కాలనీ ప్రజలు తులసి చెట్టు వద్ద అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి తులసి పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ లింగాకారానికి దీపాలు వెలిగించి భక్తి చాటుకున్నారు ఈ కార్యక్రమంలో భూక్య పద్మానాయక్, సుజాత, నాగమణి, వసుంధర, సరళ, మంగ, రమా, సీత, శారద, దీప తదితరులు పాల్గొన్నారు.

# కృతిమ ఇసుక తాయారు చేస్తే చర్యలు తప్పవు

## - సీఐ గంగాధర్



**కద్తాల్, నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కృతిమ ఇసుక తాయారు చేస్తే చర్యలు తప్పవని కద్తాల్ సీఐ గంగాధర్ హెచ్చరించారు. శనివారం మండలంలోని పుల్లేరు బోడు తండాకు చెందిన జన్యా నాయక్ ఎలాంటి అనుమతులు లేకుండా మట్టితో కృతిమ ఇసుక తాయారు చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. కృతిమ ఇసుక తాయారు చేస్తున్న జన్యా నాయక్ పై కేసు నమోదు చేసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎవరైనా కృతిమ ఇసుక తాయారు చేస్తే రూ. 2లక్షలు జరిమానా విధించి జైలుకు పంపిస్తామని సీఐ గంగాధర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి షాక్

-బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు.
-స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి.
-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ నవంబర్ 15. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండలం చిలుకమర్రి గ్రామానికి చెందిన దూదిపాల రాజేందర్ రెడ్డి తోపాటు 30కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ 2సంవత్సరాల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.2 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. బోనస్ 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాపీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా అని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో లోకసాని శ్రీనివాస్ రెడ్డి,జేటామోని రాములు, దూదిపాల మాధవ రెడ్డి, తేలుకుంట్ల వెంకట్ రెడ్డి, మారేపల్లి లింగయ్య, దూదిపాల దామోదర్ రెడ్డి, ఇరిగి మహేష్, లింగయ్య,చంద్రమౌళి, వెంకటేష్, తిరుమల్, నగేశ్, వాసుదేవ రెడ్డి , నర్సింహ, యాదగిరి,రమేష్, వెంకటయ్య, ఇరిగీ తిరుమల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి,టీ అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,ఎర్ర యాదగిరి, గోలి గిరి, కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రామావత్ దామోదర్, కర్నాటి రవి,వంశీ, వెంకటయ్య, సత్తయ్య,తదితరులు ఉన్నారు.

# దళితులకు ఎస్సీఆర్పీఎస్ అండగా ఉంటుంది



**ఆమనగల్లు, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (ఎస్సీఆర్పీఎస్) ముఖ్య నాయకుల సమావేశం శనివారం ఆమనగల్లు కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి జాతీయ నాయకులు మ్యాతరి బలరాం, డాక్టర్ దేవేంద్రప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
సమితి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కర్నె శ్రీశైలంకి నివాళి అర్పించిన అనంతరం, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజంలో అంటరాని తనం, కుల వివక్ష అనుభవించిన వారికి భారత రాజ్యాంగం విద్య, ఉద్యోగం, రాజకీయ రిజర్వేషన్లు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. అయితే కొందరు క్రైస్తవులుగా (బీసీ- బీ- సీ) మారి అక్రమంగా రిజర్వేషన్లు అనుభవిస్తూ, నిజమైన ఎస్సీల అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే ఎస్సీఆర్పీఎస్ మండల, గ్రామ కమిటీలను బలోపేతం చేసి, కుల వివక్ష, రిజర్వేషన్ల దోపిడీపై సమాజంలో అవగాహన కల్పించి, పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీబీ వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జినుకుంట్ల భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్, అధికార ప్రతినిధి వద్ది నిరంజన్, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ బోయినపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి మహేష్, తలకొండపల్లి మండల కన్వీనర్ ఎంగి రాజు, గ్రామ అధ్యక్షులు దుబ్బ మల్లేష్, ఎట్టి రాజు, ప్రవీణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ చిత్రపటం తొలగింపు

## బడంగ్‌పేట్‌లో అలజడి!




**బడంగ్‌పేట్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని కమిషనర్ తొలగించడం, ఆయన జన్మదిన శుభాకాంక్షల కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు పూర్తికాకముందే తొలగించడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి దారితీసింది. బీజేపీ శ్రేణులు, స్థానిక ప్రజలు కలిసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసిన మోదీ చిత్రపటాన్ని అకస్మాత్తుగా తొలగించడం పూర్తి స్థాయి రాజకీయ వివాదానికి కారణమైంది. కమిషనర్ వ్యవహారశైలికి నిరసనగా ప్రజలు, బీజేపీ నాయకులు కలిసి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మోదీ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేశారు. దేశ ప్రధానమంత్రిపై ప్రజల్లో ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం సహనం చెరిపేసే చర్య అని వారు పేర్కొన్నారు. "కాంగ్రెస్ ఒత్తిళ్లకు లొంగి పనిచేస్తున్న కమిషనర్" అని బీజేపీ ఆరోపించింది. మోదీ ఫ్లెక్సీలు 24 గంటలు పూర్తికాకముందే తొలగించగా, ఇతర నాయకుల ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉంచడం పరిపాలనలో పాక్షికతకు బహిరంగ నిదర్శనం అని బీజేపీ మండిపడింది.బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షుడు రాలగూడం రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "మున్సిపల్ కమిషనర్ నిష్పాక్షిక అధికారిలా కాకుండా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడులకు లోనై నిర్ణయాలు తీసుకుంటున్నారు. మోదీ చిత్రపటం తొలగించడం, ఫ్లెక్సీలను వేగంగా తొలగించడం దేశ ప్రధానమంత్రికి చేసిన అవమానం. ఇలాంటి చర్యలను ప్రజలు సహించరు" అని సంయుక్తంగా పేర్కొన్నారు."ఎవరి ఆదేశాలపై మోదీ గారి చిత్రపటం తొలగించబడింది? ఫ్లెక్సీలపై సమాన నిబంధనలు ఎందుకు అమలు చేయలేదు? కమిషనర్ నిష్పాక్షికత ఎక్కడ?" అని ప్రశ్నించారు.బీజేపీ నాయకులు హెచ్చరిస్తూ, "పరిపాలనలో నిష్పాక్షికత తప్పనిసరి. దేశ ప్రధానమంత్రిపై ప్రజల గౌరవానికి భంగం కలిగించే నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. భవిష్యత్తులో ఇలాంటి వివక్షాత్మక చర్యలు పునరావృతం కాకుండా అధికారులు నిష్పాక్షికంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ముళ్లిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు క్యారాగారి అరవింద్, అగ్రిసెట్టి సైదులు, ఏ. యాది రెడ్డి, రామాచారి, మురళీధర్ రెడ్డి, సతీష్ నంద, కిరణ్ రాజ్, మధుతేజ, అఖిల్, కృష్ణ యాదవ్, మల్లేష్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు చేస్తే కఠిన చర్యలు: మ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి నవంబర్ 16( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హెచ్చరించారు. శనివారం మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, ధాన్యం లారీలో ఎక్కిన తర్వాత రైతుకు సంబంధం ఉండదని, ఏ సమస్యలైనా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించాలని చెప్పారు. మిల్లర్లు రైతులతో నేరుగా సంబంధం పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం నిర్వాహకుల బాధ్యత అని మ్మెల్యే అన్నారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సమైక్య నేతలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర విస్తృత సమావేశం విజయవంతం



**వనపర్తి నవంబర్ 16( నీలగిరి ఎక్స ప్రెస్):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం హయత్‌నగర్‌లోని మల్లికార్జున కమ్యూనిటీ భవనంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ, ఇంకా అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలు, సంక్షేమ పథకాలు నిజంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీని కోరారు. అలాగే ప్రజాసేవ దిశగా ముందుకు వస్తున్న యువ జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, గద్వాల అధ్యక్షులు గిరిబాబు ఉపాధ్యక్షులు బంకల రవీందర్ తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ యూనివర్సిటీ సమస్యలపై వీసీ తో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేటీ

పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టి కి తీసుకోవచ్చిన వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్




**నల్లగొండ,నవంబర్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎంఎల్సీ తీన్మార్ మల్లన్న ముందడుగు వేశారు. శనివారం యం.జి.యూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌ను కలిసిన మల్లన్నకు వీసీ శాలువాతో సన్మానం చేశారు. విద్యార్థులతో దాదాపు రెండు గంటలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు అనంతరం వీసీ అల్తాఫ్ హుస్సేన్ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిపాలనా, అకాడెమిక్ సమస్యలు, హాస్టల్, తప్పనిసరి సదుపాయాలు, భవనాల మరమ్మతులు, పరీక్షల ఆలస్యం, రిజల్ట్స్ వంటి అనేక అంశాలను ఎంఎల్సీ తీన్మార్ మల్లన్నకు వివరించారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన చర్యలు తీసుకుంటామని వీసీ హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం, సంబంధిత శాఖల నుండి అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తామని, విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఫాలోఅప్ చేస్తామని ఎమ్మెల్సీ మల్లన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్మల ప్రవీణ్ రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు నాగరాజు గౌడ్, రంగన్నతో పాటు టి.ఆర్.పి పార్టీ వివిధ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో.. ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి



**కడ్తాల్, నవంబర్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండలం మైసిగండి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిటిడిఓ రామేశ్వరి దేవి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిర్సా ముండా పాతికేళ్ళు రాకముందు ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన అయన ధైర్య సాహసాలను గుర్తు చేస్తూ నవంబర్ 15న జన్ జాతీయ దివాస్ దినంగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. భగవాన్ బిర్సా ముండా గిరిజన జాతి స్వతంత్ర సమరయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాల్ రాజ్, పాపయ్య, గోపాల్ నాయక్, గణేష్, నరేందర్, రామేశ్వరి, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక





**బొంగులూరు, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహాసభలు శనివారం బొంగులూరులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన కమిటీని 15 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ముదేంటి యాదయ్య, జిల్లా అధ్యక్షులుగా వర్కాల బాలరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి సుధాకర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పల్లె సత్తయ్య గౌడ్, అంతటి చంద్రయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా పట్నం నరసింహ, వర్కాల ముత్యాలు, బాబయ్యా ఎంపికయ్యారు.జిల్లా కమిటీ సభ్యులుగా వెంకటేష్, యాదగిరి గౌడ్, నరసింహ గౌడ్, రమేష్ గౌడ్, పరమేష్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కల్లు గీత వృత్తి రక్షణకై సంఘం నిరంతరం పోరాటాలు చేస్తుందని, ఈ పోరాటాలకు జిల్లా వ్యాప్తంగా గీత కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు



**మహేశ్వరం, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని అమీర్‌పేట గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరికీ శుభం కలగాలని కోరుకున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# దేశంలో తీవ్రవాదం కొత్త దారుల్లో ప్రారంభం

**- శ్రీరాములు అందెల**



**బాలాపూర్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఢిల్లీ, శ్రీనగర్‌లో జరిగిన బాంబు పేలుళ్లపై స్పందించిన మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి అందెల శ్రీరాములు తీవ్రవాదం కొత్త దారుల్లో ఆరంభం కావడం దురదృష్టకరమని అన్నారు.దేశ భద్రత మనందరి సామాజిక బాధ్యత అని, ప్రజలు అపరిచిత వస్తువులు, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహేశ్వరం పరిధిలో అనధికారిక వలసదారులపై అనుమానాలు ఉన్నాయని, కాలనీ స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేసి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.' 'మన దేశ భద్రత మన బాధ్యత. మహేశ్వరం నియోజకవర్గాన్ని మన చేతులలో భద్రంగా ఉంచుకుందాం" అని ఆయన స్పష్టం చేశారు.

## గ్లోబిట్ సమ్మిట్ 2025 విద్యుత్ పనులను పర్యవేక్షించిన చిలుకమర్రి చక్రపాణి



**తుక్కుగూడ, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని ఫోర్త్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబిట్ సమ్మిట్ 2025 సదస్సు ఏర్పాట్లలో భాగంగా విద్యుత్ పనులను టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి శనివారం పరిశీలించారు.మహేశ్వరం 400 కెవీ సబ్‌స్టేషన్, మీరఖాన్‌పేట్ 33 కెవీ సబ్‌స్టేషన్, నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేసినట్లు కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాలకృష్ణ తెలిపారు.ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్, ఏడిఈ శంకర్, ఏఈ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన కేఎల్ఆర్



**మహేశ్వరం, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) శంకుస్థాపన చేసి, మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంగోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.గ్రామ శాఖ అధ్యక్షుడు దసరా నాయక్, గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్, బూత్ అధ్యక్షుడు హరి సింగ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్లా లాజర్, మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్, ఏఎంసి డైరెక్టర్ అల్లే బిక్షపతి, మాజీ సర్పంచ్ రాజు నాయక్, స్థానిక నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణపూర్ జలాశయ, కెనాల్ ముంపు భూములకు రూ. 23.50 కోట్ల పరిహారం



**గంగాధర, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీపాదసాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ 2లో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ జలాశయం, కెనాల్ ముంపు భూముల రైతులకు ప్రభుత్వం పరిహారం విడుదల చేసింది.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ రూ. 23.50 కోట్లు మంజూరు చేసింది. ప్రాజెక్టు విస్తరణలో భాగంగా నారాయణపూర్, స్తంభంపల్లి చెరువులు, వేములవాడకు గ్రావిటీ కెనాల్ నిర్మాణం కోసం భూములు సేకరించారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కృషి ఫలితంగా ఈ పరిహారం నిధులు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు ఈ నిధుల ద్వారా పరిహారం చెల్లించనున్నారు.

## ప్రజలందరిపై గోవిందుడి అనుగ్రహం ఉండాలి: కేఎల్ఆర్



**మహేశ్వరం, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం అమీర్‌పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్తీకమాస శనివారం ఏడుకొండలవాడిని దర్శించుకోవడం అదృష్టమని, స్వామివారి అనుగ్రహం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కేఎల్ఆర్‌కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ సత్తినేని వెంకటరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండురంగ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు, గ్రామీణ పట్టణ అధ్యక్షుడు లాజర్, అమీర్‌పేట గ్రామ శాఖ అధ్యక్షుడు హైతాబాద్ రాజేందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఆవుల రఘుపతి, సభ్యుడు కడల భాస్కర్తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమికోసం, భుక్తికోసం, ఆదివాసి విముక్తికోసం బిర్సా పోరాటం

**- చిక్కిరి శ్రీకాంత్**



**రంగారెడ్డి, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఘన నివాళి అర్పించారు.జార?ండ్ రాష్ట్రంలో నవంబర్ 15, 1875న జన్మించిన బిర్సా ముండా, బ్రిటిష్ పాలనలో ఆదివాసులపై జరిగిన అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. శిస్తు పేరిట ఆదివాసి మహిళలపై జరిగిన అరాచకాలను అడ్డుకోవడానికి, ఆదివాసుల గౌరవం, హక్కుల కోసం బిర్సా ముండా ఉద్యమం చేపట్టారని తెలిపారు.భారతదేశంలో బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి బిర్సా ముండా తొలి స్ఫూర్తిదాయక నాయకులలో ఒకరని, ఆయన ఆశయాలు ఆదివాసులందరికీ ఆదర్శప్రాయమని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివాసుల హక్కులను, అడవి సంపదను, ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

## 37వ రోజు చేరిన శబరిమలై మహా పాదయాత్ర




**ఎలిగేడు, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రానికి చెందిన బుర్ర అజయ్ గౌడ్ అయ్యప్ప మాల ధరించి శబరిమలై మహా పాదయాత్రలో పాల్గొంటున్నారు. గురుస్వామి నాగరాజు ఆధ్వర్యంలో సాగుతున్న ఈ పాదయాత్ర నేటికి 37 రోజులు పూర్తయి, ఇప్పటివరకు 1100 కిలోమీటర్లు ప్రయాణించారు.తమిళనాడులోని శైలం అయ్యప్ప దేవాలయంలో గురుస్వామి ముఖేష్ అజయ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, "అయ్యప్ప కృప దయతో పాదయాత్ర సకలముగా జరుగుతోంది. ఇంకా 12 రోజుల్లో 350 కిలోమీటర్లు పూర్తి చేసి స్వామి వారి దర్శనం చేసుకుంటాను" అని తెలిపారు.

## వెల్దండలో ఘోర రోడ్డు ప్రమాదం - మహిళ మృతి



**వెల్దండ, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గేటు సమీపంలో శనివారం రాత్రి శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మోటార్‌సైకిల్ డీసీఎంను ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.సమాచారం అందిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అనంతరం వెల్దండ పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వారిని అంబులెన్స్‌లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# రాజీయే రాజామార్గం



**బాలాపూర్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అన్ని కోర్టు ప్రాంగణాల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడింది.జిల్లా న్యాయమూర్తి చైర్మన్ శ్రీకర్ణ కుమార్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద బీమా, కన్స్యూమర్ కోర్టు, ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించేందుకు 20 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేశారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ హనుమంతరావు మాట్లాడుతూ, "రాజీకి ఆమోదయోగ్యమైన కేసులను పరిష్కరించేందుకు సిబ్బంది సహకారం అందిస్తున్నారు. ఇప్పటివరకు 2050 పైచిలుకు కేసులు పరిష్కరించబడ్డాయి. కక్షిదారులకు సుమారు 1,33,80,000 నష్టపరిహారం అందించబడింది" అని తెలిపారు.సివిల్ కేసుల్లో రాజీ కుదుర్చుకున్నవారు చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆస్తి, కుటుంబ సమస్యల వంటి కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక మంచి వేదిక అని, "లోక్ అదాలత్‌లో కేసు రాజీ అవడం ద్వారా ఇరువర్గాలు గెలిచినట్టే" అని స్పష్టం చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

-మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**నిజాంపేట్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్స్ కాలనీలో పిల్లలు, యువకుల కోసం ఏర్పాటు చేసిన ఇండోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్ కోర్ట్ ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఎం.ఎస్. రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు, కమిటీ సభ్యులు ఫణి రాజు, సురేష్ రెడ్డి, కాలనీ వాసులు, పిల్లలు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం

కుత్బుల్లాపూర్‌లో విజయోత్సవం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో 126వ డివిజన్‌లో విజయోత్సవం జరిగింది.ఈ సందర్భంగా నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాకాయలు పేల్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్. మల్లారెడ్డి హాజరయ్యారు. గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, కేశవ్ యాదవ్‌తో పాటు రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుధ, నాయకులు సిద్ధిరాం రెడ్డి, పరశురాం, సిద్ధారెడ్డి, జగన్, నరేష్ గౌడ్, రాజు, మురళీకృష్ణ, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆదాయానికి చేప పిల్లల పెంపకం

- అంగన్వాడీ, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



**ఇల్లంతకుంట, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం అనంతగిరి రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం చేప పిల్లల పెంపకాన్ని ఉచితంగా ప్రోత్సహిస్తోందని, చెరువుల్లో వదిలిన చేప పిల్లలు పెరిగి పెద్దవైన తర్వాత మత్స్యకారులు విక్రయాల ద్వారా ఆదాయం పొందాలని సూచించారు. కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి సంపాదన శక్తిని పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.తరువాత అనంతగిరి గ్రామంలో నిర్మించనున్న అంగన్వాడీ నూతన భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు వివరించారు.అదే రోజు రేపాక గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఆకుల సత్యం, మాతంగి అనిల్, తీగల పుష్పలత, వెలిచాల జ్యోతితో పాటు అధికారులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో వందేమాతర ర్యాలీ

- విద్యార్థులతో కలిసి సామూహిక గీతం



**మానకొండూర్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు మానకొండూర్ మండల కేంద్రంలో ఘనంగా వందేమాతర ర్యాలీ నిర్వహించారు.బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులు జాతీయ జెండాలతో మానకొండూర్ యూనియన్ బ్యాంకు వద్ద నుండి పల్లె మీద చౌరస్తా వరకు ర్యాలీగా పాల్గొన్నారు. అనంతరం మానవహారం ఏర్పడి సామూహిక వందేమాతర గీతం ఆలపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ హాజరై మాట్లాడుతూ, "స్వాతంత్రోద్యమానికి ఊతం అందించిన వందేమాతరం గేయం 150 సంవత్సరాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో ప్రజలందరూ భాగస్వాములు కావాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, నాయకులు సొన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, ఉషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, మాచర్ల కోటేశ్వర్, తాళ్లపెల్లి సంపత్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలి



**అమ్రాబాద్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండల కేంద్రంలోని చింతలంపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకోవడానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పి. నరసింహ మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించాలని, నిబంధనలు లేకుండా రోజుకు 800 రూపాయల కూలి ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, దిక్కులేని మహిళలకు నెలకు 2500 రూపాయలు చెల్లించాలని ఆయన కోరారు. కూలీలు ఏదైనా ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, పని ప్రదేశాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాసయ్య, కార్యదర్శిగా సిహెచ్. పద్మ, ఉపాధ్యక్షులుగా భాస్కర్, రాములు, ఏ. చిట్టెమ్మ, సహాయ కార్యదర్శులుగా మౌనిక, సిహెచ్. ప్రసాద్, కోశాధికారిగా సి. పార్వతమ్మ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. మల్లేష్‌తో పాటు సంఘ నాయకులు, కూలీలు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా రెండో విడత నగదు విడుదల చేయాలి

-వ్యవసాయ కార్మిక సంఘం

**అచ్చంపేట, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా రెండో విడత నగదు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో డి.టి. నజీర్ కు వినతిపత్రం అందజేశారు.జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఇప్పటివరకు కేవలం మొదటి విడతగా 6,000 మాత్రమే జమ చేయగా, మిగతా రెండో విడతను తక్షణమే అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు.కూలీల వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించాలని, మహిళలకు నెలకు 2,500 నగదు, ఆసరా పెన్షన్లు రెట్టింపు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్లను ఇప్పుడు మంజూరు చేయకపోవడం విడ్డూరమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్. మల్లేష్, మండల కార్యదర్శి వర్ధం సైదులు, నాయకులు వెంకటయ్య, సురేష్, రవి రాజు, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేయాలి




**మంచిర్యాల, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో వాకథాన్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, వృద్ధులు తమ అనుభవంతో భవిష్యత్ తరాలకు మార్గదర్శకులని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. వృద్ధుల పోషణ చట్టబద్ధమైన హక్కు అని, ఈ నెల 21న పోలీస్ సంక్షేమ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.తరువాత నస్పూర్‌లో జరిగిన వ్యవసాయ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే యాసంగి సీజన్‌లో రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేయాలని సూచించారు. జిల్లాలో 1.43 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయని, ఎరువులు యూరియా నిల్వలు సమీక్షించి రైతులకు ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు.రైతులకు ఆధునిక సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, రాయితీలపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని, పంట నష్టాలపై అధికారులు వెంటనే నివేదికలు సమర్పించాలని సూచించారు. వరి, పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన పంట ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని, పత్తి కొనుగోలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు."వృద్ధులు మార్గదర్శకులు రైతులు లబ్ధి పొందేలా పంట సాగు చేయాలి" అని కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాకు రానున్న సిపిఐ రాష్ట్రజాత



**నాగర్‌కర్నూల్, నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్రజాత ఈ నెల 17వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లాకు రానుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి. ఫయాజ్ తెలిపారు.జాత ఉదయం 10 గంటలకు తిమ్మాజీపేట చేరుకుని, అక్కడి నుండి బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం, తెలకపల్లి, అచ్చంపేట మీదుగా ప్రయాణించి, సాయంత్రం దిండి వద్ద నల్గొండ జిల్లాకు అప్పగించబడనుంది. 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న తరుణంలో ఈ రాష్ట్రజాత జిల్లాకు రావడం గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ జాతకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. బాల నరసింహ, సిపిఐ ఎమ్మెల్సీ నల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇతర పార్టీ నాయకులు నాయకత్వం వహించనున్నారని తెలిపారు.జిల్లాలో జాత ప్రవేశించినప్పటి నుండి జిల్లా సరిహద్దు దాటేంతవరకు పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వాగతం పలకాలని, జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సమావేశానికి విస్తృతంగా హాజరుకావాలని ఫయాజ్ పిలుపునిచ్చారు.

# కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన



**కరీంనగర్,నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి వారి దుఃఖంలో భాగమయ్యారు. పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం చిన్ననాటి స్నేహితుల నివాసాలకు వెళ్లి వారితో ఆప్యాయంగా గడిపారు.కోతిరాంపూర్‌లో మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పడిశెట్టి భూమయ్య కుమారుడు సాయి చరణ్ రమ్య వివాహం ఇటీవల జరగగా, నూతన వధూవరులను మంత్రి ఆశీర్వదించారు. తన క్లాస్‌మేట్ విద్యామారి రాంగోపాల్ కుమారుడు శ్రీధర్ ఐఏఎస్ (మణిపూర్) వివాహం ఇటీవల జరగగా, ఈరోజు నూతన దంపతులను ఆశీర్వదించారు. ముస్కు శ్యామ్ సుందర్ రెడ్డి కుమారుడు అభిలాష్ రెడ్డి వివాహం ఇటీవల జరగగా, కరీంనగర్‌లోని వారి నివాసంలో నూతన దంపతులను ఆశీర్వదించారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చక్రధర్ తండ్రి మరణించడంతో, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిన్ననాటి స్నేహితులు ఇవి కిరణ్, వేణు తదితరులను కలుసుకుని వారితో ఆప్యాయంగా గడిపారు. వారి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఉన్నత విద్యలు అభ్యసించి జీవితంలో మంచి ప్రయోజకులుగా మారాలని ఆకాంక్షించారు.తాజాగా మృతి చెందిన కోడూరి శైలేష్ నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజలతో అనుబంధాన్ని మరింత బలపరిచారు.

## భారతీయ జనతా పార్టీ మండల సమావేశం



**గంభీరావుపేట నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లా పార్టీ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన మండల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌చార్జిలుగా ఆడెపు రవీందర్, గూడూరి భాస్కర్ హాజరై నాయకులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ నెల 18న సిరిసిల్లలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే భారీ పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని, 19న హుజురాబాద్‌లో జరిగే సమావేశానికి ప్రతి బూత్ నుండి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా కన్వీనర్లు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాజిద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు మోహన్, నర్సింలు, నాయకులు గంట అశోక్, గుర్రం నాగరాజు గౌడ్, కావేటి దుర్గేష్, స్వామి ఆంజనేయులు, సర్వోత్తమ్ నర్సింలు, రవీందర్, శ్రీనివాస్ చారి, సంతోష్ చారి, దేవేందర్ యాదవ్, ప్రసాద్, చంద్రం యాదవ్, రాజు రెడ్డి, పుల్యా నాయక్, సంగని లింగం, రవీందర్ నాయక్, రాజు, శ్రీనివాస్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల పరిశ్రమ దర్శనం



**పెద్దపల్లి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు జకోటియా కవర్ ఫ్యాక్టరీని సందర్శించి పరిశ్రమలకు అవసరమైన కవర్ల తయారీ విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేశారు. అల్ట్రాటెక్ వంటి సంస్థల కోసం తయారు చేసే కవర్లు, రైస్ బ్యాగులు, ఇండస్ట్రియల్ కవర్లు ఎలా రూపుదిద్దుకుంటాయో ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్శనలో విద్యార్థులు ముడి పదార్థాల వినియోగం, కటింగ్, ప్రింటింగ్, స్టిచింగ్, లామినేషన్, ప్యాకింగ్ వరకు మొత్తం తయారీ ప్రక్రియను గమనించారు. ఫ్యాక్టరీ సిబ్బంది యంత్రాల పని విధానం, ఉత్పత్తి నాణ్యత నియంత్రణపై వారికి వివరించారు. పాఠ్యపుస్తకాలకతీతంగా ప్రాయోగిక జ్ఞానం పొందిన ఈ పరిశ్రమ యాత్ర విద్యార్థుల్లో పరిశ్రమలపై ఆసక్తిని పెంచిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# గీతా విద్యా నిలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన




**జగిత్యాల నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యా నిలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ, 1875లో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గీతం స్వాతంత్ర ఉద్యమ సమయంలో భారతీయులందరినీ ఏకం చేసిన స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు.వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు సామూహిక గీతాలాపన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ గీతం ప్రాధాన్యత ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి వాడవాడలా సామూహిక గీతాలాపన జరగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, వందేమాతర కన్వీనర్ నలమాసు వైకుంఠం, కో కన్వీనర్ సుధావేని మహేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జూంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా కోశాధికారి సుంకెట దశరథ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సుంచు సురేష్, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్, ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, సీనియర్ నాయకులు మరిపెల్లి సత్యం, కాయితి శంకర్, జున్ను రాజేందర్, ధోనికల నవీన్, రాపర్తి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, గాదాసు రాజేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి, సేంద్రీయ ఎరువులతో భూములు సారవంతం

### ఎమ్మెల్యే విజయరమణ రావు




**పెద్దపల్లి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సులో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి పంటలతో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పంట మార్పిడి ద్వారా భూములు సారవంతంగా మారుతాయని తెలిపారు. అధిక యూరియా వాడకం వల్ల దిగుబడులు తగ్గుతాయని, సేంద్రీయ ఎరువులు ఉపయోగించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.ఆయిల్ ఫామ్ సాగు రైతులకు అధిక లాభాలు ఇస్తుందని, ఒక్క ఎకరాకు లక్ష రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని చెప్పారు. ఈ సాగు 35 సంవత్సరాల పాటు లాభాలను అందిస్తుందని, మొక్కలు ఉచితంగా లభిస్తాయని, 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తారని వివరించారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చని, చీడపీడల బెడద ఉండదని, తుఫానులను కూడా తట్టుకుంటుందని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు 60 కోట్ల బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని, ప్రస్తుత సీజన్‌లో అది 100 కోట్లకు చేరుకునే అవకాశముందని అన్నారు. గత పాలకులు రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడు కపట ప్రేమతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సహకార సంఘం చైర్మన్ మోహన్ రావు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**వేములవాడ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.పట్టణ పరిధిలో 19 మందికి రూ.7 లక్షలు, రూరల్ మండలంలో 10 మందికి రూ.3.48 లక్షలు, అర్బన్ మండలంలో 16 మందికి రూ.6 లక్షల విలువైన చెక్కులు అందజేశారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్, రుణమాఫీ వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 20 కోట్లకు పైగా సహాయం మంజూరైందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 800 కోట్ల మేర లబ్ధిదారులకు సహాయం అందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బొంత ఓదెమ్మ అఖరి మజిలీ యాత్రకు సహాయం చేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్



**రామగుండం నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే 60 ఏళ్ల వృద్ధురాలు ఓదెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున మరణించారు. అంత్యక్రియల కోసం సహాయం కోరగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ వెంటనే స్పందించారు.ఓదెమ్మ అంత్యక్రియలకు కావలసిన సామగ్రిని మృతురాలి ఇంటికి పంపించి సహాయం అందించారు. కుటుంబ పరిస్థితి తెలిసిన వెంటనే ముందుకొచ్చిన మడిపెల్లి మల్లేష్ సేవా భావాన్ని స్థానికులు ప్రశంసించారు.ఓదెమ్మ కుటుంబ సభ్యులతో పాటు ఇందిరమ్మ కాలనీవాసులు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ మరియు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్‌లో వయోవృద్ధుల దినోత్సవ ర్యాలీ



**వరంగల్,నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నవంబర్ 15 నుండి 19 వరకు జరగనున్న ఈ వారోత్సవాల భాగంగా ర్యాలీ వరంగల్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ వరకు సాగింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ సంఘాలు, వృద్ధాశ్రమ బృందాలు, మహిళా సంఘాలు, ఏవీవీ వాకర్స్ క్లబ్ సభ్యులు, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిల్ చింత సారంగపాణి, శ్రీ కే. మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ సత్య శారదాతో పాటు రిటైర్డ్ సహాయ కార్మిక కమిషనర్, ప్రస్తుతం వాకర్స్ ఇంటర్నేషనల్ -303 గవర్నర్ భారతి కురాకుల కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లబ్ సభ్యులు, అధికారులు, వయోవృద్ధులు ఉత్సాహంగా ర్యాలీలో భాగమయ్యారు.

## పెద్దపల్లిలో సహకార వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నవంబర్ 14 నుంచి 20 వరకు జరగనున్న 72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టరేట్‌లోని తన చాంబర్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆత్మనిర్భర్ భారత్ నినాదంతో సహకార సంస్థల ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడానికి వారోత్సవాలు వారం రోజుల పాటు వివిధ అంశాలతో నిర్వహించబడతాయని తెలిపారు. సహకార సంస్థల ద్వారా గ్రామీణాభివృద్ధి, యువత మహిళల సాధికారత, హస్తకళలు చేనేత, మత్స్య సంపద అభివృద్ధి, ఆరోగ్యం, పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో విస్తరణతో పాటు ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా వ్యాపార నమూనాల్లో ఆవిష్కరణలు చోటు చేసుకుంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ



**హుస్నాబాద్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లలను చెరువులో విడుదల చేశారు. ఈ పంపిణీ ద్వారా 253 మంది మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. నియోజకవర్గంలోని 165 చెరువులకు గాను మొత్తం 38 లక్షల 92 వేల చేప పిల్లలను విడుదల చేయనున్నారు. ఈ పథకం ద్వారా 4,144 మంది మత్స్యకారుల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు మూడు మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లు అందజేశారు. అంతేకాకుండా ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు భరోసా కల్పించేందుకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా రూ.5 లక్షల బీమా అందజేస్తున్నట్లు వెల్లడించారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు జిల్లా అధికారులు పర్యవేక్షించాలి



**పెద్దపల్లి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వ బ్యాంకు ఖాతాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వినియోగించని బ్యాంకు ఖాతాల్లో జమచేసిన నిధులను ఆర్‌బిఐ నుంచి వెనక్కి పొందేందుకు సంబంధిత శాఖలు కే.వై.సి వివరాలు, రిక్వెస్ట్ లెటర్లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 22 నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. డిసెంబర్ చివరి నాటికి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని, ఇందుకోసం కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా అధికారి రెండు పాఠశాలలను తనిఖీ చేసి, రాబోయే ఐదు సంవత్సరాలకు అవసరమైన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# బీహార్ ఓటర్ల తీర్పు

## - హుజురాబాద్‌లో బీజేపీ సంబరాలు



**హుజురాబాద్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ఘనవిజయం సాధించిన సందర్భంగా హుజురాబాద్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. స్వీట్స్ పంపిణీ చేసి, బాణసంచా కాల్చి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, బీహార్ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలకు, మంచి పాలనకు స్పష్టమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. బీహార్ ఓటర్ల తీర్పు చారిత్రకమని, ఎన్డీఏ పట్ల దేశవ్యాప్తంగా నమ్మకాన్ని మరింత బలపరిచిందని అన్నారు. మోదీ 'సబ్కా సాథ్ - సబ్కా వికాస్' సిద్ధాంతం ప్రజల హృదయాలను గెలుచుకుందని, ఈ విజయం భవిష్యత్తు ఎన్నికల్లో కూడా ఎన్డీఏ ప్రభావాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శభాష్ దేవాపూర్ పోలీస్



**దేవాపూర్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా దేవాపూర్‌లో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన ఎస్ఐ గంగారం, పోలీసు సిబ్బంది ప్రశంసలు అందుకున్నారు. కాల్వల తిరుపతి అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా ఇంటి నుండి వెళ్లిపోయి కనిపించకపోవడంతో అతని కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ గంగారం సాంకేతిక పరిజ్ఞానంతో ఒక గంటలోనే అతని స్థానం గుర్తించారు. సల్పల వాగు సమీప అటవీ ప్రాంతంలో చెట్టు కింద అపస్మారక స్థితిలో పడివున్న తిరుపతిని గుర్తించి, వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసుల వేగవంతమైన చర్యతో తిరుపతి ప్రాణం కాపాడబడింది.

# రాజీవ్ యువ వికాస్, నిరుద్యోగ భృతి అమలులో ప్రభుత్వం విఫలం



**కరీంనగర్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాజీవ్ యువ వికాస్ పథకం అమలులో ప్రభుత్వం విఫలమైందని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి విమర్శించారు. గంగాధరలో జరిగిన డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 భృతి ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పి కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల ద్వారా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు భర్తీ చేయాలని నిబంధనలు ఉన్నా, ఇప్పటివరకు భర్తీ చేయలేదని విమర్శించారు. ఖాళీ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి, స్థానిక పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సంతోష్, చిరంజీవి, రఘు, విగ్నేష్, రాహుల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు గుర్తింపు కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని వినతి



**హుస్నాబాద్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలసి కళాకారులకు గుర్తింపు కార్డులు, వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ నెల 30న కరీంనగర్‌లో జరగనున్న రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలామంది కళాకారులకు గుర్తింపు కార్డులు రాలేదని, భాషా సాంస్కృతిక శాఖ ద్వారా వాటిని మంజూరు చేయాలని కోరారు. వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలని, సంక్షేమ పథకాల ప్రచారంలో డిపిఆర్ఓ ద్వారా అన్ని జిల్లాల్లో కళాకారులకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి వెంకటలక్ష్మి సంధ్య గౌడ్, సంఘ సేవకుడు వలస సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగపురి తిరుమల, రాష్ట్ర కార్యదర్శి దాట్ల నిర్మల, రాష్ట్ర కోశాధికారి ఎద్దు మమత, కమిటీ సభ్యులు, జిల్లా కళాకారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ఊరట కల్పించాలి



**రామగుండం నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చలికాలంలో ఉదయం ఐదు గంటలకే హాజరు కావాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించడం పట్ల ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, ఏఐటియుసి నేత ఎం.ఏ. గౌస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండా, వానా, చలైనా తమ బాధ్యతలను నిర్వర్తించే పారిశుధ్య కార్మికులను వేధించడం అన్యాయమని, కరోనా సమయంలో చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. మహిళా కార్మికులను అవహేళన చేస్తూ, సొంత అవసరాల కోసం కార్మికులను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని, చర్యలు తీసుకోకపోతే ఆర్.ఎం.సి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# స్వతంత్ర సమరంలో మొట్టమొదటి గిరిజన యోధుడు బిర్సా ముండా



**జగిత్యాల నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీహార్ రాష్ట్రానికి చెందిన బిర్సా ముండా స్వతంత్ర సమరంలో మొట్టమొదటి గిరిజన యోధుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు పేర్కొన్నారు. బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1858 -94 మధ్యకాలంలో గిరిజనులను ఏకం చేసి బ్రిటిష్ వారు అక్రమంగా వసూలు చేస్తున్న పన్నులకు వ్యతిరేకంగా పోరాడారని, రెండు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. 1897లో 400 మంది సైన్యాన్ని సొంతంగా తయారు చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని, వేలాది గిరిజనులను అరెస్టు చేసినా మొక్కవోని దీక్షతో పోరాడారని గుర్తుచేశారు. 1900 ఫిబ్రవరి 3న బ్రిటిష్ ప్రభుత్వం విషప్రయోగం చేసి బిర్సా ముండాను బలి తీసుకుందని తెలిపారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గిరిజన తండాలకు తాగునీరు, సాగునీరు, రోడ్లు, వెలుతురు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందిస్తూ బిర్సా ముండా ఆశయాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, గిరిజన నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో శరీరం ఉత్తేజం

## కరీంనగర్‌లో అవగాహన కార్యక్రమం




**కరీంనగర్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరల్డ్ డయాబెటిక్ అవగాహనా నెల సందర్భంగా లయన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి 15 రోజుల యోగా కార్యక్రమం నిర్వహించి నేడు అస్త్ర కన్వెన్షన్‌లో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీసు కమిషనర్ గౌస్ ఆలం స్వయంగా యోగాసనాలు చేసి, యోగా శరీరానికి ఉత్తేజం కలిగించడమే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, మధుమేహం వంటి వ్యాధుల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ఐ శ్రీధర్ రెడ్డి, లయన్ హన్మండ్ల రాజిరెడ్డి, లయన్ ఎస్. కోదండరాం, ఎనుగుర్తి రమేష్, సింగం రాజు, ముత్యాల రమేష్, మర్రి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు గుర్తింపు కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని వినతి




**హుస్నాబాద్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలసి కళాకారులకు గుర్తింపు కార్డులు, వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ నెల 30న కరీంనగర్‌లో జరగనున్న రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలామంది కళాకారులకు గుర్తింపు కార్డులు రాలేదని, భాషా సాంస్కృతిక శాఖ ద్వారా వాటిని మంజూరు చేయాలని కోరారు. వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలని, సంక్షేమ పథకాలలో ప్రచార అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి వెంకటలక్ష్మి సంధ్య గౌడ్, సంఘ సేవకుడు వలస సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగపురి తిరుమల, రాష్ట్ర కార్యదర్శి దాట్ల నిర్మల, రాష్ట్ర కోశాధికారి ఎద్దు మమత, కమిటీ సభ్యులు, జిల్లా కళాకారులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో కార్తీక వనభోజనాలు



**కరీంనగర్ నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలోని ఔషధ మొక్కల ఉద్యానవనంలో ఉసిరి, జాజికాయ, జాపత్రి, బిర్యానీ ఆకు, బాదం, సపోటా, వేప, శతావరి, లవంగం, బ్రహ్మ కమలం, ఇన్సులిన్, ఎర్రచందనం, వాము, మిరియాలు, యాలకులు, లిచ్చి వంటి మొక్కలను సంరక్షిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు, ఎంఎస్సీ బోటనీ విద్యార్థులు పాల్గొన్న ఈ వనభోజనాలకు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మామిడిపల్లి సత్య ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తాళ్లపల్లి రాజయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మొక్కల ప్రాముఖ్యతపై విద్యార్థులతో చర్చించి, వృక్షశాస్త్ర విభాగం కృషిని అభినందించారు.

## విశ్వగురువుగా భారత్‌ను నిలబెట్టడమే బీజేపీ లక్ష్యం



**పెద్దపల్లి నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీహార్ ఎన్నికల్లో బీజేపీ విజయం దేశ రాజకీయ దిశను మార్చే చారిత్రాత్మక తీర్పు అని, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టడమే పార్టీ లక్ష్యమని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో బీహార్ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, దేశ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన కోరుకుంటున్నారని, ఆ ఆశయాలను నెరవేర్చగలిగిన పార్టీ బీజేపీ మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అవినీతి, కులరాజకీయం, కుటుంబరాజకీయం వల్ల దేశాన్ని దశాబ్దాల పాటు వెనక్కి నెట్టిందని విమర్శించారు. బీహార్ ఫలితాలు కాంగ్రెస్‌ను పూర్తిగా తుడిచిపెట్టే దిశగా ప్రజల సంకల్పాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. బీహార్ వంటి పెద్ద రాష్ట్రం బీజేపీ కైవసం కావడం కేవలం ఒక విజయం కాకుండా దేశ రాజకీయ దిశను మార్చే తీర్పు అని, అదే స్ఫూర్తితో తెలంగాణలో కమలం జెండా ఎగరేస్తామని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీ విజయఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం.

### పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్




**పాట్నా నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. బిహార్ ఎన్నికల సమయంలో.. బీజేపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది. ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్‌కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. బిహార్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్‌కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్‌కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్‌లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బీజేపీ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం కేవలం తాత్కాలిక ప్రక్రియ మాత్రమేనని.. త్వరలోనే ఈ ముగ్గురినీ పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు బిహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

# బీహార్ ఫలితాల ఎఫెక్ట్..

### రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన లాలూ కుమార్తె.. కుటుంబంతోనూ తెగదెంపులు



**న్యూఢిల్లీ: -నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీహార్ ఎన్నికల్లో ఆర్జేడీకి గట్టి షాక్ తగిలిన విషయం తెలిసిందే. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డేయే కూటమి 202 స్థానాల్లో జయభేరి మోగించింది. ఇక అధికారంలోకి రావాలనుకున్న ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహాఘుట్‌బంధన్ కూటమి ఘోర పరాభవం పాలైన విషయం తెలిసిందే. ఈ ఓటమి నుంచి కోలుకోకముందే ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్‌కు మరో షాక్ తగిలింది. ఆయన కుమార్తె రాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, కుటంబంతో సంబంధాలను కూడా తెంచుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'నేను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. అలాగే నేను నా కుటుంబాన్ని కూడా వదులుకుంటున్నాను. సంజయ్ యాదవ్, రమీజ్ నన్ను చేయమని అడిగింది ఇదే' అంటూ సంచలన ట్వీట్ చేశారు. ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాభవం వేళ రోహిణి ఆచార్య ప్రకటన అందరినీ షాక్‌కు గురి చేస్తోంది. కాగా, రోహిణి ఆచార్య వృత్తిరీత్యా వైద్యురాలు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని సరన్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అయితే, బీజేపీ అభ్యర్థి రాజీవ్ ప్రతాప్ రూడీ చేతిలో ఘోర ఓటమి పాలయ్యారు.

# భారతీయ మహిళ పాక్‌లో అదృశ్యం..

### మతం మారి ఆ దేశ వ్యక్తితో పెళ్లి



**న్యూఢిల్లీ: నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాకిస్థాన్ వెళ్లిన భారతీయ సిక్కు మహిళ అక్కడ అదృశ్యమైంది. అయితే మతంతో పాటు తన పేరు మార్చుకున్న ఆమె ఆ దేశానికి చెందిన వ్యక్తిని పెళ్లాడింది. మతపరమైన యాత్ర కోసం పాక్ వెళ్లిన ఆ మహిళ భారత్‌కు తిరిగి రాకపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌లోని కపుర్తలాకు చెందిన 52 ఏళ్ల సరబ్‌జీత్ కౌర్, భర్త కర్నైల్ సింగ్ నుంచి విడాకులు తీసుకున్నది. ఆమెకు ఇద్దరు కుమారులు. కాగా, గురునానక్ దేవ్ 555వ జయంతిని పురస్కరించుకుని భారత్‌కు చెందిన 1,900 మందికి పైగా యాత్రికుల బృందం నవంబర్ 4న వాఘా-అట్టారి సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించారు. పాక్ పంజాబ్ ప్రావిన్స్‌లోని చారిత్రక గురుద్వారాలను వారు సందర్శించారు. మరోవైపు నవంబర్ 13న ఈ బృందం భారత్‌కు తిరిగి వచ్చింది. అయితే ఈ బృందంతో కలిసి వెళ్లిన సరబ్‌జీత్ కౌర్ పాకిస్థాన్‌లో అదృశ్యమైంది. ఇమ్మిగ్రేషన్ ఎగ్జిట్ క్లియరెన్స్ కోసం రిపోర్ట్ చేయలేదని పాకిస్థాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించారు. ఆమె మిస్సింగ్‌పై దర్యాప్తు చేశారు. కాగా, సరబ్‌జీత్ కౌర్ ఇస్లాం మతంలోకి మారి పాకిస్థాన్‌లోని ఒక వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తన పేరును నూర్‌గా మార్చుకున్న ఆమె లాహోర్ సమీపంలోని షేక్‌పురాకు చెందిన నాసిర్ హుస్సేన్‌ను వివాహమాడింది. ఉర్దూలో ఉన్న 'నిఖానామా' (ఇస్లామిక్ వివాహ ఒప్పందం) కాపీ కూడా బయటపడింది. మరోవైపు పాకిస్థాన్ పోలీసులు ఈ విషయాన్ని భారతీయ అధికారులకు తెలియజేశారు. దీంతో సరబ్‌జీత్ కౌర్, ఆమె కుటుంబం గురించి పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. పంజాబ్‌లోని ముక్త్‌సర్ జిల్లా నుంచి ఆమె పాస్‌పోర్ట్ పొందినట్లు గుర్తించారు. పాస్‌పోర్ట్‌లో మాజీ భర్త పేరుకు బదులు తండ్రి పేరు ఉన్నట్లు కనుగొన్నారు. మాజీ భర్త కర్నైల్ సింగ్ గత 30 ఏళ్లుగా బ్రిటన్‌లో నివసిస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. పాక్‌లో అదృశ్యమై మతం మారి అక్కడి వ్యక్తిని పెళ్లాడిన సరబ్‌జీత్ కౌర్ గురించి మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

# ఆ పేలుడులో ఉగ్ర కోణం లేదు

### డీజీపీ నళిన్ ప్రభాత్




**శ్రీనగర్: నవంబర్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూకశ్మీర్‌లోని నౌగామ్ పోలీసు స్టేషన్‌లో జరిగిన పేలుడు ఘటన గురించి ఆ రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ మాట్లాడారు. నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఘటనలో ఉగ్రవాద కోణం లేదన్నారు. ఇవాళ ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ.. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన FIR 162/2025 కేసులో దర్యాప్తు చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగిందన్నారు. ఆ కేసులో భాగంగా ఫరీదాబాద్ నుంచి భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అయితే నౌగామ్ పోలీసు స్టేషన్‌లోని ఓపెన్ ఏరియాలో సురక్షితంగా ఆ పేలుడు పదార్థాలను పెట్టామని, అయితే వాటిని ఫోరెన్సిక్, కెమికల్ ఎగ్జామినేషన్‌కు పంపాల్సి ఉందన్నారు. ఎఫ్ఎస్ఎల్ బృందం రెండు రోజుల నుంచి అదే పనిలో ఉందన్నారు. చాలా సున్నితమైన పదార్థాలు కావడంతో వాటిని ఎఫ్ఎస్ఎల్ టీమ్ జాగ్రత్తగా ప్యాక్ చేస్తోందన్నారు. కానీ దురదృష్టవశాత్తు శుక్రవారం రాత్రి 11.20 నిమిషాలకు పేలుడు సంభవించినట్లు డీజీపీ నళిన్ ప్రభాత్ తెలిపారు.

# బిజినెస్

## యాపిల్ సీఈవోగా తప్పుకుంటున్న టిమ్ కుక్



న్యూయార్క్, నవంబర్ 15

అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం యాపిల్ నాయకత్వంలో భారీ మార్పులు జరగబోతున్నాయా..అవుననే అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుతం సీఈవోగా వ్యవహరిస్తున్న టిమ్ కుక్ తన పదవి నుంచి వైదొలగడానికి సిద్ధమవుతున్నాడని ఫైనాన్షియల్ టైమ్స్ ఒక కథనాన్ని ప్రచూరించింది. దీంతో కంపెనీ బోర్డు నూతన సీఈవో కోసం వెతుకులాట ప్రారంభించింది.అలాగే ప్రస్తుతం కంపెనీ హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగానికి సీనియర్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జాన్ తెర్నాస్‌తో ఈ స్థానాన్ని భర్తి చేయాలనుకుంటున్నది. దీనిపై కంపెనీ ప్రతినిధి స్పందించడానికి నిరాకరించారు. గడిచిన 14 ఏండ్లుగా ఆయన కంపెనీ సీఈవోగా విధులు నిర్వహిస్తున్నారు.

## కొండదిగుతున్న బంగారం..

**ఒకేరోజు తగ్గిన రూ 5 వేలు ధర**
**రూ.1.21 లక్షలకు**
**పడిపోయిన తులం విలువ**



న్యూఢిల్లీ, నవంబర్ 15

బంగారం కొండదిగుతున్నది. రికార్డుల మీద రికార్డుల బద్దలు కొట్టిన పుత్తడి గడిచిన పక్షం రోజుల్లో భారీగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా షట్‌డౌన్ ముగియడం, ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు సంకేతాలివ్వడంతో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం శనివారం ఒకేరోజు రూ.5000 తగ్గి రూ.1,21,895కి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర శుక్రవారం ఒకేరోజు 127 డాలర్లు పడిపోవడం కూడా గోల్డ్ ధర తగ్గడానికి ప్రధాన కారణమని బులియన్ వర్తకులు పేర్కొన్నారు.

**రూ.8 వేలు దిగొచ్చిన కిలో వెండి**

బంగారంతోపాటు వెండి ధరలు దిగొచ్చాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.8,700 తగ్గి రూ.1,53,720కి తగ్గింది. కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ వెండి 5.56 శాతం తగ్గి 50.21 డాలర్లకు పడిపోవడం కూడా మరో కారణం.

**భవిష్యత్తులో డిమాండ్ అంతంతే**

ప్రస్తుతం తగ్గుముఖం పట్టిన బంగారం భవిష్యత్తులో డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండనున్నదని విశ్లేషకులు అంటున్నారు. స్వల్పకాలంపాటు బంగారం ధరలు దిద్దుబాటుకు గురికావచ్చుని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. దేశీయంగా పండుగ సీజన్ కూడా ముగియడం, ఇప్పట్లో పెళ్లిళ్లు కూడా లేకపోవడంతో డిమాండ్ గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు.

పసిడి ధరలు తగ్గడానికి కారణాలు..
ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు ప్రకటించడం
అమెరికా షట్‌డౌన్ ముగియడం..
ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలపడటం

## 39 వేల గ్రాండ్ విటారా కార్ల రీకాల్




న్యూఢిల్లీ, నవంబర్ 15

మారుతి సుజుకీ భారీ స్థాయిలో వాహనాలను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఫ్యూయల్ లెవల్ ఇండికేటర్, వార్నింగ్ లైట్‌లో సాంకేతిక లోపం కారణంగా 39,506 యూనిట్ల గ్రాండ్ విటారా కార్లను రీకాల్ చేస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది. డిసెంబర్ 9, 2024 నుంచి ఏప్రిల్ 29, 2025 మధ్యకాలంలో తయారైన ఈ వాహనాల్లో ఈ లోపాన్ని గుర్తించినట్టు పేర్కొంది. ఈ బ్యాచ్‌లో ఉత్పత్తైన కొన్ని వాహనాల్లో స్పీడోమీటర్ అసెంబ్లీలో ఫ్యూయల్ లెవల్ వార్నింగ్ లైట్ సరిగా పనిచేయడం లేదని, దీన్ని సరిచేసే విషయంలో కార్ల యజమానులకు డీలర్ల సమాచారం ఇవ్వనున్నట్టు తెలిపింది. కారును తనిఖీ చేసి పాడైన విడిభాగాన్ని ఉచితంగా రీప్లేస్ చేస్తారని వెల్లడించింది.

# స్పోర్ట్స్

## విజయం ఎటు తిరిగేనో?.. ఈడెన్ గార్డెన్స్‌లో స్పిన్నర్ల షో

**ఒకేరోజు 15 వికెట్లు**
**జడేజా ధాటికి సఫారీలు కుదేలు**
**గిల్ సేనను నిలువరించిన హర్మర్**
**పర్యాటక జట్టుకు 63 పరుగుల ఆధిక్యం**



కోల్‌కతా

బంతి గింగిరాలు తిరుగుతూ బౌలర్లు ఆధిపత్యం చెలాయిస్తున్న ఈడెన్ గార్డెన్స్ టెస్టు ఆసక్తికరంగా సాగుతున్నది. బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ బంతితో స్పిన్నర్లు మాయ చేయడంతో ఈ మ్యాచ్‌లో భారత్ పట్టు బిగించింది. సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా (4/29), మణికట్టు మాంత్రికుడు కుల్‌దీప్ యాదవ్ (2/12) మాయ చేయడంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఏడు కీలక వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసింది. ఫైన్ టెంబా బవుమా (29లి) ఒంటరిపోరాటం చేస్తుండగా ఆ జట్టు ప్రస్తుతం 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో సఫారీ స్పిన్నర్ సైమన్ హర్మర్ (4/30), పేసర్ మార్కో యాన్సెన్ (3/35) ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 189 రన్స్‌కు కుప్పకూలింది. కేఎల్ రాహుల్ (39), వాషింగ్టన్ సుందర్ (29) ఫర్వాలేదనిపించారు. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ మ్యాచ్ మూడో రోజైన శనివారం ముగియడం దాదాపుగా ఖాయం! అయితే ఈ పిచ్‌పై 130-150 పరుగుల లక్ష్యాన్ని చేధించడమూ కష్టమేనన్న విశ్లేషణల నేపథ్యంలో విజయం ఎవరి వైపు మళ్లుతుందోనన్న ఆసక్తి నెలకొంది.

**తిప్పేసిన జడ్డూ**

తొలి రోజు స్పిన్నర్లకు అంతగా సహకరించని ఈడెన్ గార్డెన్స్ పిచ్.. రెండో రోజు మాత్రం గిర్రున తిరిగింది. మూడో రోజు నుంచి స్పిన్నర్లకు సహకరిస్తుందని అంచనాలు వేసినా.. రెండో రోజుకే స్పిన్నర్లు మ్యాచ్ ఫలితాన్ని శాసించే విధంగా రాణించారు. భారత ఇన్నింగ్స్‌లో హర్మర్ బంతులను ఎదుర్కొనేందుకు బ్యాటర్లు తంటాలు పడటంతో స్టాండ్ ఇన్ కెప్టెన్ రిషభ్ పంత్.. రెండో ఓవర్ నుంచే స్పిన్నర్లకు బంతినిచ్చాడు. ఏడో ఓవర్లో బంతినందుకున్న కుల్‌దీప్.. నాలుగో బంతికి రికెల్టన్ (11)ను వికెట్ల ముందు బలిగొన్నాడు. 9వ ఓవర్లో బౌలింగ్‌కు వచ్చిన జడ్డూ.. నిరాటంకంగా 11 ఓవర్లు వేసి సఫారీ వెన్ను విరిచాడు.

పిచ్‌పై ఉన్న బౌన్స్‌ను సద్వినియోగం చేసుకుంటూ కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు విసిరుతూ ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. 9వ ఓవర్లో జడ్డూ వేసిన రెండో బంతిని స్వీప్ చేయబోయిన మార్క్మ్ (4) షార్ట్ లెగ్ వద్ద జురెల్ చేతికి చిక్కాడు. 17వ ఓవర్లో అతడు.. మల్డర్ (11), టోని డీ జార్జి (2)ను బోల్తా కొట్టించాడు. డ్రింక్స్ విరామం తర్వాత అదిరిపోయే బంతితో స్టబ్స్ (5)ను బౌల్డ్ చేశాడు. 28వ ఓవర్లో అక్షర్.. వెరీన్ (9)ను పెవిలియన్‌కు పంపాడు. యాన్సెన్ (13) కూడా అతడినే అనుసరించడంతో సఫారీలు ఏడో వికెట్ కోల్పోయారు. బవుమాతో పాటు బాష్ (1లి) క్రీజులో ఉన్నారు.

**హర్మర్ మాయకు కుదేలు**

అంతకుముందు భారత ఇన్నింగ్స్ సైతం స్పిన్‌కు కుదేలైంది. ఓవర్‌నైట్ స్కోరు 37/1తో రెండో రోజు ఆరంభించిన భారత్ తొలి గంటలో బాగానే ఆడింది. రాహుల్, సుందర్ సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. స్పిన్నర్ కేశవ్ మహారాజ్‌ను ఈ జోడీ సమర్థంగానే ఎదుర్కొంది. డ్రింక్స్ సమయానికి 75/1గా ఉన్న టీమ్ఇండియా.. ఆ తర్వాత తడబడింది. డ్రింక్స్ ముగిశాక బంతి అందుకున్న హర్మర్.. తన తొలి ఓవర్లోనే వాషింగ్టన్‌ను ఔట్ చేసి వికెట్ల ఖాతా తెరిచాడు. కెప్టెన్ గిల్ ఎదుర్కున్న మూడో బంతిని బౌండరీగా తరలించినా తర్వాత మెడ పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాడు. అతడి స్థానంలో వచ్చిన పంత్ (24 బంతుల్లో 27, 2 ఫోర్లు, 2 సిక్సలు) వేగంగా ఆడాడు. సౌతాఫ్రికా స్పిన్నర్లపై ఎదురుదాడికి దిగిన పంత్.. మహారాజ్ బౌలింగ్‌లో 4, 6 బాదాడు. కానీ మహారాజ్ 40వ ఓవర్లో రాహుల్.. స్లిప్స్‌లో మార్క్మ్ క్యాచ్ పట్టడంతో 30 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. మహారాజే వేసిన 42వ ఓవర్లో పంత్ 6,4తో రెచ్చిపోయినా బాష్ బౌలింగ్‌లో కీపర్ వెరీన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. లంచ్ తర్వాత హర్మర్.. జురెల్ (14), అక్షర్ (16)ను ఔట్ చేసి ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. ఈ ఇద్దరితో కలిసి విలువైన పరుగులు చేసిన జడేజా (27) భారత్‌ను ఆధిక్యంలోకి తీసుకొచ్చాడు. 171/5తో కాస్త మెరుగ్గానే కనిపించిన గిల్ సేనను.. హర్మర్, యాన్సెన్ భారత లోయరార్డర్‌ను దెబ్బకొట్టారు.

**గిల్ అనుమానమే?**

తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ మెడ నొప్పితో మైదానాన్ని వీడిన కెప్టెన్ గిల్ ఈ టెస్టులో పాల్గొనడం అనుమానంగానే మారింది. రెండో రోజు ఆట ముగిసిన తర్వాత అతడిని స్ట్రెచర్‌పై సమీపంలో ఉన్న ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం గిల్.. బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు. 2 టెస్టుల్లో భారత్ తరఫున 300 వికెట్లు, 4 వేల పరుగులు చేసిన రెండో ఆటగాడు జడేజా. అంతకుముందు ఈ జాబితాలో కపిల్ దేవ్ ఉన్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ఈ ఘనత సాధించినవారిలో జడ్డూది నాలుగో స్థానం.

సంక్షిప్త స్కోర్లు
దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : 159 ఆలౌట్
భారత్ : 62.2 ఓవర్లలో 189 ఆలౌట్ (రాహుల్ 39, సుందర్ 29, హర్మర్ 4/30, యాన్సెన్ 3/35) దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ : 35 ఓవర్లలో 93/7 (బవుమా 29లి, యాన్సెన్ 13, జడేజా 4/29, కుల్‌దీప్ 2/12)

## సంజూకు కెప్టెన్సీ.. ఒక్క పోస్ట్‌తో స్పష్టత ఇచ్చిన సీఎస్కే..!



ఐపీఎల్ ట్రేడ్ డీల్‌లో సంజూ శాంసన్ ను దక్కించుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 10 మందిని వదిలేసింది. ఎంఎస్ ధోనీ మరొక్క సీజన్ మాత్రమే ఆడనున్న నేపథ్యంలో చెన్నై భావి సారథిగా సంజూను నియమిస్తారనే వార్తలు వినిపించాయి. పద్దెనిమిదో సీజన్ ముందు కెప్టెన్సీ చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ ను తప్పించి.. శాంసన్‌కు పగ్గాలు అప్పగిస్తారనే కథనాలు వస్తున్నాయి. అయితే.. ఇవన్నీ గాలివార్తలే అంటోంది సీఎస్కే ఫ్రాంచైజీ.పంతొమ్మిదో సీజన్ కోసం అట్టిపెట్టుకున్న, వదిలేసిన ఆటగాళ్ల జాబితాను శనివారం వెల్లడించిన చెన్నై.. ఒక్క పోస్ట్‌తో వదంతులకు చెక్ పెట్టింది. ఇప్పటికిప్పుడు కెప్టెన్సీ బదలాయింపు ఉండదని.. రుతురాజే తమ నాయకుడని ధ్రువీకరించింది ఫ్రాంచైజీ. గత ఎడిషన్ ఆరంభం మ్యాచ్‌కు ముందే ధోనీ వారసుడిగా ఎంపికైన గైక్వాడ్.. అనూహ్యంగా గాయంతో టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ప్రస్తుతం ఇండియా ఏ తరఫున ఆడుతున్న అతడు శతకంతో చెలరేగాడు. ఐపీఎల్ ముందు ఫామ్ అందుకున్న గైక్వాడ్.. ఈసారి టైటిల్ అందించాలనే పట్టుదలతో ఉన్నాడు.గత సీజన్‌లో దారుణంగా ఆడిన ఆటగాళ్లపై వేటు వేసింది చెన్నై యాజమాన్యం. కోట్లు ఆర్జిస్తూ.. జట్టుకు ఉపయోగపడని వాళ్లను రిలీజ్ చేసింది. ఈ జాబితాలో డెవాన్ కాన్వే, రాహుల్ త్రిపాఠి, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా వంటి పలువురు స్టార్ ఆటగాళ్లు ఉండడం గమనార్హం. అబుధాబీ వేదికగా డిసెంబర్ 16న జరిగే వేలంలో చెన్నై ఫ్రాంచైజీ బృందం రూ.43.4 కోట్ల పర్స్‌తో హాజరుకానుంది.

**చెన్నై సూపర్ కింగ్స్ :** రీటైన్డ్ ప్లేయర్లు - ఎంఎస్ ధోనీ, జేమీ ఓవర్టన్, నూర్ అహ్మద్, నాథ్ ఎల్లిస్, అన్షుల్ కంబోజ్, ముకేశ్ చౌదరీ, రామక్రిష్ణ ఘోష్, సంజూ శాంసన్(ట్రేడ్ డీల్), రుతురాజ్ గైక్వాడ్, శివం దూబే, శ్రేయాస్ గోపాల్, ఖలీల్ అహ్మద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, ఉర్విల్ పటేల్.

**సీఎస్కే వద్దనుకున్న ప్లేయర్లు -** డెవాన్ కాన్వే, రాహుల్ త్రిపాఠి, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా, షేక్ రషీద్, విజయ్ శంకర్, కమలేశ్ నగర్‌కోటి, వన్ష్ బేడీ, ఆండ్రూ సిద్ధార్థ్.